# నవభూమి

www.navabhoomi.in

5 | విజయవాడ | బుధవారం | 27 । ఆగస్టు । 2025


## ఏలూరు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**దెందులూరు ఆగస్టు 26 నవభూమి :** విఘ్నాలను తొలగించి జ్ఞానం ప్రసాదించే దేవుడు విఘ్నేశ్వరుడు. సాధ్యమైనంత వరకూ భక్తులంతా మట్టి గణపతి ప్రతిమలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పర్యావరణాన్ని కాపాడాలని కోరుకుంటూ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ఈ వినాయక చవితి ప్రజల జీవితాల్లో మరిన్ని సుఖ:సంతోషాలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.ఆ మహాగణపతి ఆశీర్వాదంతో గత ఏడాది నుంచి ఏలూరు పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోగలిగామని, రాబోవు రోజుల్లో కూడా పోలవరం, సమస్యలు, హాస్పిటల్ రైల్వే అభివృద్ధి పనులు, కొవ్వూరు – భద్రాచలం రైల్వే లైన్, రైల్వే క్రాసింగుల వద్ద ఆర్వోబీల నిర్మాణం సహా అనేక అభివృద్ధి పనులు, ఇతర సంక్షేమ కార్యక్రమాలు చేసుకోబోతున్నామని, అన్ని పనులకు కూడా ఎటువంటి విఘ్నాలు లేకుండా ఆ గణపతి చూడాలని కోరుకుంటున్నానన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.మండపాల వద్ద జాగ్రత్త...పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొనే పండుగ వినాయక చవితి అని, ప్రజలంతా పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు, తమ ఆరోగ్యం, భద్రత పట్ల శ్రద్ధ వహించాలని ఎంపీ కోరారు. ఈ సందర్భంగా.. భక్తుల ఇబ్బందులను గమనించి వినాయక మండపాలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఎంపీ గుర్తుచేశారు. ఇందుకు చొరవతీసుకున్న ప్రియతమ యువనేత, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, సీఎం చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని వినాయక మండపాల నిర్వాహకులు జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని, పోలీసు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారి సూచనలు పాటించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

## మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

### పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్





**అనంతపురం, ఆగస్టు 26 నవభూమి:**మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం నగరంలోని రాంనగర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపిపిసిబి) ప్రాంతీయ కార్యాలయం సమీపంలో మట్టి వినాయకుడిని పూజిద్దాం – పర్యావరణాన్ని రక్షిద్దాం అంటూ నిర్వహించిన పర్యావరణ అనుకూల వినాయక చవితి అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఉచితంగా మట్టి వినాయకులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రజలు మట్టి గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని మరియు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నివారించాలని కోరారు. ఎందుకంటే అవి నీటి వనరులను కలుషితం చేస్తాయని, పర్యావరణ పరిరక్షణలో వ్యక్తుల పాత్రను కూడా వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి మట్టి గణేష్ విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడంలో ఏపిపిసిబి చొరవను అభినందించారు. ఏపిపిసిబి పర్యావరణ ఇంజనీర్ బివై.ముని ప్రసాద్ మాట్లాడుతూ రామ్ నగర్ లోని ఏపిపిసిబి ప్రాంతీయ కార్యాలయం సమీపంలో స్టాల్ ఏర్పాటు చేసిందని మరియు ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏపిపిసిబి సుమారు 3,000 మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికుమార్, ఏపిపిసిబి అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా ఎంపికైన మురళికి పలువురు శుభాకాంక్షలు



**దెందులూరు ఆగస్టు 26 నవభూమి :** ఏలూరు జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా వడ్లపట్ల మురళి ఎన్నికైన సందర్భంగా ఎస్ టి యు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నారాయణ , సురేష్ మరియు పెదవేగి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరసా నాగార్జున ,ప్రవీణ్ మరియు సీనియర్ నాయకులు ఎన్ శ్రీనివాసరావు, షఫీ ,ఎం. సత్యనారాయణ, గుప్త, అమృత్, రమేష్ , సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయ సంఘం అధ్యక్షులు మురళి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయ సమస్యలతో పాటు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు

## సత్యనారాయణపురంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**దెందులూరు ఆగస్టు 26 నవభూమి :** రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సబ్సిడీలను సభ్యులను చేసుకుని అభివృద్ధి చెందాలని వ్యవసాయ శాఖ ఏడి అనిల్ కుమారి అన్నారు. మంగళవారం దెందులూరు మండలం సత్యనారాయణపురం గ్రామంలో వ్యవసాయ శాఖ దెందులూరు మండల అధికారి ఎల్ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు, పంటలకు వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగించి నివారణకు చర్యలుపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సీతంపేట కాల్వ సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పర్వతనేని రంగారావు, రైతు సంఘం నాయకులు కలపాల చంద్రశేఖర్ బుజ్జి, దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కలపాల శ్రీహరి , వ్యవసాయ విస్తరణాధికారి వెంకటనాయుడు,రైతులు ఉన్నారు




## సమాచారం ఇవ్వటంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలి

◆ ఆర్టిఐ చట్టాన్ని నీరుగారిస్తున్న అధికారులపై ఆర్టిఐ కమిషన్‌కి ఫిర్యాదు చేస్తాం - కుంజ శ్రీను



**చింతూరు నవభూమి :** అక్రమ కట్టడాలకు సంబంధించిన వివరాలు ధ్రువీకరించి ఇవ్వాలని సహ చట్టం కింద దరఖాస్తు చేస్తే 30 రోజులు దాటిన రెవిన్యూ, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఉద్దేశ పూర్వకంగానే సమాచారం ఇవ్వడం లేదని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆవేదన వ్యక్తపరిచారు. ఒకపక్క కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు సమాచారం ఇవ్వటంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్న ఏజెన్సీ లో పనిచేసే రెవెన్యూ అధికారులకు మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదని ఆయన విమర్శించారు. చింతూరు మండలంలో గుర్తించిన అక్రమ కట్టడాల కు సంబంధించిన సమాచారం ఇవ్వాలని గత నెల 25వ తారీఖున చింతూరు ఎమ్మార్వో కార్యాలయంలో సహ చట్టం కింద దరఖాస్తు చేస్తే ఇంతవరకు సమాచారం ఇవ్వలేదని ఆయన అన్నారు. అలాగే రంపచోడవరం నియోజకవర్గం లో పలు మండలాల్లో ఆర్టిఐ చట్టం కింద అక్రమ కట్టడాల జాబితా ఇవ్వాలని దరఖాస్తు చేసిన సమాచారం ఇవ్వలేదని, కొన్ని మండలాల వాళ్లు సమాచారం పంపితే వాటిలో సంతకాలు లేవని, కొంతమంది ఎమ్మార్వోలు ఎండార్స్మెంట్లు మాత్రమే పంపి సమాచారం ఇవ్వకుండా ఎగ్గొట్టారని, కొంతమంది ఎమ్మార్వోలు సంతకాలు లేకుండా సమాచారం ఇచ్చి దానికి ఎండార్స్మెంట్ లేకుండా ఇచ్చారని, కొన్ని మండల కార్యాలయాల్లో మేము పెట్టిన దరఖాస్తు లేవని తిరిగి మమ్మల్ని ఎప్పుడు పెట్టారు అని అడుగుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇటువంటి అధికారులపై కమిషన్ మరియు ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమ దారులకు నోటీసులు ఇచ్చి ఉద్దేశపూర్వకంగానే అక్రమ కట్టడాలు కూల్చకుండా రెవిన్యూ, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని దీనికి కారణం అధికారులకు ముడుపులు అందటమేనని ఆయన ఆరోపించారు. నోటీసులు ఇచ్చి మూడు నెలలు గడుస్తున్న చాలా చోట్ల అక్రమ కట్టడాలు కూల్చకపోవటం కారణం అక్రమ దారులకు అధికారులకు మధ్య కుదిరిన ఒప్పందమేనని ఆయన విమర్శించారు. దీని మూలంగానే అక్రమ కట్టడాల జాబితా కోసం దరఖాస్తు చేసిన నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. మూడు నెలల క్రితం జిల్లా కలెక్టర్ అక్రమ కట్టడాల తొలగింపు ఆగలేదు అని పేపర్ ప్రకటన ఇచ్చి ఉన్నారు కానీ ఈ మూడు నెలలుగా ఎక్కడ కూడా అక్రమ కట్టడాలు తొలగింపు ప్రక్రియ జరగలేదు. చింతూరు లో కూడా నోటీసులు ఇచ్చి మూడు నెలలు దాటుతుందని కానీ ఇప్పటివరకు అక్రమ కట్టడాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. చింతూరు అధికారులకు అక్రమ కట్టడదారుల నుంచి ఎంత సొమ్ము అందిందో తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన చింతూరు ఎమ్మార్వో నీ తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమాచారం ఇవ్వటంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులందరిపై సమాచార హక్కు చట్టం కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## జిల్లా ప్రజలకు 'వినాయక చవితి' శుభాకాంక్షలు







**అనంతపురం ఆగస్టు 26 నవభూమి:** గణనాథుని ఆరాధన సమాజంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం, సద్భావనలను పెంపొందిస్తుందని, గణపతి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యంతో నిండాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, రాష్ట్ర వైద్య, సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్..లు సంయుక్తంగా ఆకాంక్షించారు.ఈ నెల 27న "వినాయక చవితి" పర్వదినాన్ని పురస్కరించుకుని... వారు మంగళవారం ఒక ప్రకటనలో.. జిల్లా ప్రజలకు తమ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ వేడుకల సందర్భంలో ప్రజలు సాంప్రదాయాలు, ఆచారాలు గౌరవిస్తూ పర్యావరణహిత పద్ధతిలో పూజలు నిర్వహించాలని సూచించారు. రసాయన పూతలతో చేసిన విగ్రహాలకంటే మట్టి విగ్రహాల వినియోగం పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందని తెలిపారు. అలాగే విగ్రహ నిమజ్జనాలు శాంతియుతంగా, పర్యావరణానికి హాని కలగకుండా నిర్వహించాలన్నారు.అలాగే, పండుగ వేడుకల్లో ప్రజలు క్రమశిక్షణ పాటించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా సఖ్యతతో జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతగా ఈ పండుగను నిర్వహించాలని వారు కోరారు పండుగలు, వేడుకలు.. మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిబింబాలు అని.. ఈ వినాయక చవితి పర్వదినం.. ప్రతి ఒక్కరికీ విఘ్నాలను తొలగించి సంతోషాన్ని, ఆనందాన్ని అందించాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తస్థాయిలో అందాలని, జిల్లా ప్రజలకు పరిపూర్ణమైన ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటూ.. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు. ఆ గణపతి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లాను ముందంజలో నిలపాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు. తగు జాగ్రత్తలు పాటిస్తూ.. ఆనందోత్సాహాలతో గణపతి ఉత్సవాలను నిర్వహించుకోవాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

## శాంతి సామరస్యం గణనాధుడి ఉత్సవం

◆ మండపాల నిర్వహకులకు పోరుమామిళ్ళ పోలీసులు పలు సూచనలు

◆ పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు ఈ జాగ్రత్తలు తప్పనిసరి



**కాశినాయన ఆగస్టు 26 (నవభూమి):**రాష్ట్రంలో వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి , మండపాల అనుమతులకు రాష్ట్ర పోలీస్ శాఖ ఏకగ వాక్ష విధానాన్ని అమలులోకి తీసుకువచ్చింది అన్నారు. %స్తుఱఅవంష్ట్రబ్‌-ఖిజ.అవ్% వెబ్ సైట్ ద్వారా నిర్వాహకులు ఉచితంగా పోలీసుల అనుమతులు పొందవచ్చునన్నారు. ఆన్ లైన్ దరఖాస్తు అనంతరం సంబంధిత పోలీసు అధికారి మండపాన్ని సందర్శించి అనుమతులు మంజూరు చేస్తారన్నారు. మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. ఆ వివరాలు వారి మాటల్లోనే ఈ జాగ్రత్తలు తప్పనిసరి : – మండపాలకు విద్యుత్ తీగలు తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, త్రీ పిన్ ప్లేగ్లు , ఎం సి బి సాకెట్లు వాడాలి, అధిక వేడి బలుపులు , కవర్ చేయని హెూల్ జెన్ లైట్లు వినియోగించరాదు , ధ్రువీకరించిన ఎలక్ట్రిషన్లతో పను లు చేయించాలి. మండపాలలో నూనె దీపాలు వెలిగించే చోటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి . నీరు ,ఇసుక , అందుబాటులో ఉంచాలి, అనుకోని అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే 101 కు సమాచారం అందించాలి. ఊరేగింపులు నిమజ్జన సమయంలో విద్యుత్ దీపాలు, జనరేటర్లు , సీసీ కెమెరాలు ఉండాలి, ఇద్దరు మించి వాలంటీర్లు నిరంతరం అందుబాటులో ఉండాలి, ట్రాఫిక్ అడ్డంగా రోడ్డుపై మండపాలు పార్కింగ్ ఏర్పాటు చేయకూడదు, ఊరేగింపులో పటాకులు వాడరాదు, మండపాల వద్ద సౌండ్లు పెట్టకూడదు పీ సి బి నిర్ణయించిన పరిమితిలోనే మైకులు వాడాలి , రాత్రి 10:00 గంటలు నుంచి ఉదయం 6 గంటల వరకు మైకులు నిషేధం. అలాగే మద్యం తాగి ఊరేగింపులో పాల్గొనడం , కవింపు చర్యలతో ఎదుటివారితో గొడవలు దిగడం వంటివి చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. మండపాలు వద్ద అవాంచనీయ ఘటనలు జరగకుండా కమిటీ వారు తగు జాగ్రత్తలు పాటించాలి. చిన్న పిల్లల విషయంలో నిర్లక్ష్యంగా ఉండరాదు అన్నారు. ఆనందంగా గడపండి : – ఇలాంటి చవితి ఉత్సవాలను ప్రజలు ఆనందంగా నిర్వహించుకోవాలని ప్రజలకు ఇబ్బందులు తలెత్త కుండా కమిటీ నిర్వహకులు చూసుకోవాలి. వినాయక ఉత్సవాల్లో నిర్వహించే ఊరేగింపులు సాంస్కృతిక కార్యక్రమాల్లో మహిళలతో నృత్యాలు, అశ్లీల కార్యక్రమాలు ఏర్పాటు చేయకూడదు సమాజంలో అందరూ భక్తిశ్రద్ధలతో నవరాత్రులలో పాల్గొనే విధంగా ఆదర్శంగా నిర్వహికులు ఉండాలి. ప్రజలకు ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా సీఐ 9121100630, వాట్సాప్ నంబర్ తో పాటు 112 కు సమాచారం అందించవచ్చు

## ఘనంగా మట్టి వినాయకుల పంపిణీ

**అనంతపురం ఆగస్టు 26 నవభూమి:** అనంతపురం నగరంలో హౌసింగ్ బోర్డు కాలనీలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో 1000 మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి సెల్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేషులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హౌసింగ్ బోర్డ్ లో అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయకుడిని పంచడం అభినందనీయమని, వినాయక చవితి అనగానే దేశవ్యాప్తంగా కులాలకి మతాలకి అతీతంగా చేసుకునే ఏకైక పండుగని, ఆనాడు బాలగంగాధర్ తిలక్ దేశవ్యాప్తంగా వీధిలో ఉన్నటువంటి ప్రజలు ఒక కుటుంబముగా కలిసి పోవాలంటే అలాగే అన్ని మతాలు కలిసి చేయాలని అలాంటి కలిసి చేసే పండుగ వినాయక చవితి అని ,ఈరోజు వీధుల్లో అందరూ ఐక్యంగా వినాయకుని విగ్రహం పెట్టి కుటుంబ సమేతంగా పూజలు చేసి ఐదు రోజులు పాటు నిత్య పూజ కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ప్రజల మధ్య ఒక ఐకమత్యాన్ని తీసుకుచ్చే పండుగ వినాయక చవితి అని ఈ వినాయక చవితి రోజు దేశ ప్రజలందరూ సుఖంగా ఉండాలని, భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం ప్రపంచంలోనే విశ్వ గురువు స్థాయికి వెళ్లే విధంగా దేశ ప్రజలందరూ కూడా శ్రమించే శక్తి ఆ వినాయకుడు ఇవ్వాలని, అందరూ కలిసికట్టుగా ఉండాలని, ముఖ్యంగా నరేంద్ర మోడీ చెప్పినట్లు స్వదేశీ వస్తువులను తీసుకొని దేశ ఆర్థిక మూలాలను మెరుగుపరిచే విధంగా మన స్వశక్తి మీద మనం నిలబడే విధంగా ప్రజలందరూ కూడా స్వదేశీ వస్తువులు కొనాలని వారు తెలిపారు, హౌసింగ్ బోర్డ్ ఎల్ఐసి వద్దస్థానికులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో మట్టి వినాయకులు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు మారుతి గోవింద్, ఈశ్వర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, మల్లేశ్వరి మండల అధ్యక్షులు బోయ లక్ష్మణ్, చక్రధర్ యాదవ్, సాయి వివేక్, చంద్రమోహన్ రెడ్డి, లాలెప్ప నాగేంద్ర రంజిత్, కుళ్లాయప్ప, రవి, ఆనంద్, తిరుమలరెడ్డి, పోగుల కుమారయ్య, రాజశేఖర్, శివ, రాజేష్ అని పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



## దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మదర్ తెరిసా జయంతి వేడుకలు



**దెందులూరు ఆగస్టు 26 నవభూమి :** సేవా,దయ ,ప్రేమ చూపుతూ కుష్టు వ్యాధిగ్రస్తులను సైతం దగ్గరకు తీసుకుని ప్రేమ ఆప్యాయతలను అనురాగాలను పంచిన మదర్ తెరిసా నేటి సమాజానికి ఆదర్శప్రాయురాలని దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కలపాల శ్రీహరి, ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ బి సుందరిబాబు అన్నారు మంగళవారం దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మదర్ తెరిసా జయంతి సందర్భంగా ఉన్న మదర్ తెరిసా విగ్రహానికి దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కలపాల శ్రీహరి, ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ బి సుందరిబాబు ,డాక్టర్లు ప్రసాద్ నాయక్ పలువురు ఆధ్వర్యంలో తెరిసా విగ్రహానికి పూలమాలనేసి నివాళులర్పించారు. ఆమె చేసిన సేవా కార్యక్రమాలు వివరించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు శానిటేషన్ సూపర్వైజర్ అనిల్ కుమార్ వైద్యులు పాల్గొన్నారు

## స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన జనసేన నాయకులు



**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 26:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సివిల్ సప్లై శాఖ ద్వారా రేషన్ స్మార్ట్ కార్డులు విడుదల చేసింది. ఈ కార్డులలో కూటమి భాగస్వామ్యం ఉన్న జనసేన నాయకులు సైతం పంపిణీ చేశారు. మండల కేంద్రమైన ఏఎస్ పేట లో అనుమసముద్రం గ్రామంలో కొత్త రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ జనసేన నాయకులు మండల కన్వీనర్ అక్బర్ బాషా ఆయన మద్దతు దారులతో కలిసి ప్రారంభించారు .మండల కేంద్రమైన ఏ ఎస్ పేటలో కొత్త రేషన్ స్మార్ట్ కార్డులు (రైస్ కార్డులు) ఇవాళ్టి నుండి ప్రజలకు పంపిణీ చేయడం ప్రారంభమైన విషయం అందరికీ తెలిసిందే.క్యూఆర్ కోడ్ కలిగిన నూతన రైస్ కార్డులను ఏ.ఎస్.పేట పేట , అనుమసముద్రం సచివాలయం పరిధిలోని ఏ. ఎస్.పేట గ్రామ పంచాయతీ, అనుమసముద్రం పంచాయతీ పరిధిలోని సభ్యులకు రైస్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా , టిడిపి నాయకులు వెంకట రెడ్డి , బీజేపీ నాయకులు రాజా , రెవిన్యూ అధికారి మస్తాన్ వలి,ఏ. ఎస్.పేట విఆర్వో క్రిష్ణా, అనుమసముద్రం విఆర్వో రాఘవులు, రేషన్ షాప్ డీలర్ షేరాజ్ అలీ కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రతి అర్హులైన కుటుంబానికి కార్డులు అందజేయడం జరుగుతుందనీ తెలిపారు.పారదర్శకంగా, సులభతరంగా అందరికీ చేరే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇది మన ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న మరో మంచి అడుగు అన్నారు.

## ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు



**పుట్టపర్తి ఆగస్టు 26 నవభూమి:** హిందువులు జరుపుకునే అది పవిత్రమైన పండుగ వినాయక చవితి అని ఈ పండుగ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా బుధవారం పండుగ జరుపుకునే ప్రతి ఒక్కరికి ఆ వినాయకుడు విఘ్నాలను తొలగించి అందరి జీవితాల్లో ఆనందం ,ఆరోగ్యం ,ఐశ్వర్యంతో నింపాలని దేవుని కోరుకుంటున్నట్లు తెలిపారు. మోక్షం మంగళం మాధుర్యం ప్రసాదించే గణనాథుడి ఆశీస్సులు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజలందరికీ వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.


## వినాయక చవితి శుభాకాంక్షలు



ఉంగుటూరు శాసనసభ్యులు గౌరవనీయులు పత్సమట్ల ధర్మరాజు, గౌరవనీయులు ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు గారికి భీమడోలు గ్రామపంచాయతీ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు



కాకి వెంకటలక్ష్మి తనుజ

పంచాయతీ కార్యదర్శి భీమడోలు



# రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు పంపిణీ

**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 26:** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల స్థానంలో నూతనంగా రూపొందించిన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో బి పావని పాల్గొన్నారు .ఆత్మకూరు పట్టణంలోని 15వ వార్డు పరిధిలో ఆర్డిఓ బి పావని ఈ కార్డులను తహసిల్దార్ పద్మజ తో కలిసి పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వీరి వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజ రెడ్డి , ఆత్మకురు మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, స్థానిక టిడిపి నాయకురాలు మంగమ్మ, స్థానిక సచివాలయ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు రేషన్ వినియోగదారులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈ నూతన రేషన్ కార్డులను రేషన్ సరుకులు పొందేందుకు , వ్యక్తిగత గుర్తింపు కార్డుగా కూడా ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఈ స్మార్ట్ కార్డులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే ఆత్మకూరు ఎమ్మార్వో పద్మజ మాట్లాడుతూ మహిళలు ఈ కార్డును ఆర్టీసీ బస్సులో స్త్రీ శక్తి పథకం ద్వారా గుర్తింపు కార్డుగా కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు.. ఒకవేళ ఈ కార్డు పోయినా కూడా ఆ కార్డు పైన ఉండే నెంబర్ ఆధారంగా కొత్త కార్డును వెంటనే పొందవచ్చు అని తెలిపారు.. రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా మార్చిన ముఖ్యమంత్రి కి రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి పులిమి.శైలజ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి ఒక విజన్ తో ముందుకు వెళుతున్నారని తెలిపారు. రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా తయారు చేసే ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్కి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టి కాలనీవాసులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జయంతి వేడుకలు





**దెందులూరు. ఆగస్టు 26 నవభూమి:** తనకున్న దాంట్లోనే నలుగురికి సహాయం చేస్తూ సేవా,దయ, దానగుణం ప్రేమ తో మదర్ థెరిసా ఆశయాలకు అనుగుణంగా అందరూ ముందుకు వెళ్లాలని సుజాత ఇంజనీరింగ్ వర్క్ అధినేత, బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాదంపూడి రమేష్ బాబు అన్నారు. మంగళవారం దెందులూరు మండలం మేదిన రావుపాలెం లోను, ఏలూరు పాత బస్టాండ్ సమీపంలోని బడేటి రోడ్డు లోని సుజాత ఇంజనీరింగ్ వర్క్స్ కార్యాలయం సమీపంలో బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో మదర్ తెరిసా జయంతి సందర్భంగా తెరిసా చిత్రపటానికి బాదంపూడి రమేష్ బాబు పూలమాలు వేసి నివాళులర్పించారు. మదర్ తెరిసా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాదంపూడి రమేష్ బాబు తో పాటు పలువురు సభ్యులు ఉన్నారు.

# దెందులూరు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు ఆగస్టు 26 నవభూమి :** దెందులూరు నియోజకవర్గం లోని ప్రజలందరూ కుల మత వర్గ పార్టీలకతీతంగా వినాయక చవితిని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకొని అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి అందరికీ మంచి జరగాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా దెందులూరు, పెదవేగి, పెదపాడు, ఏలూరు రూరల్ మండలంలోని ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, దెందులూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ సీతంపేట సొసైటీ సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు యలమర్తి శ్రీనివాస్, జోగన్నపాలెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధుబాబు, మండూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ళ శివమణి గౌడ్,గాలాయగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు, జనసేన భాజపా కూటమి సభ్యులకు రైతులకు ప్రజలందరికీ, వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు

# దెందులూరు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### తెలిపిన జనసేన దెందులూరు నియోజకవర్గ నాయకులు

**దెందులూరు ఆగస్టు 26 నవభూమి :** జనసేన పార్టీ దెందులూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు లక్ష్మీ దంపతులు దెందులూరు నియోజకవర్గ ప్రజలందరికీ జనసేన పార్టీ నాయకులకు కూటమి సభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ , ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్‌కు దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వీర మహిళలకు కొఠారు ఆదిశేషు, లక్ష్మీ దంపతులు అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు





# డబ్బులిచ్చుకో..కొలతలు తగ్గించుకో!

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం దగ్గర ఒక కొలత,మరొక చోటవేరే కొలతలు
- ఏమైనా ఉంటే తహశీల్దార్‌ను అడుక్కో





**కాశినాయన ఆగస్టు 26 (నవభూమి):** రోడ్ల విస్తరణలో నీ ఇళ్లుగాని, షాప్ గాని ఎలాంటి డ్యామేజ్ జరగ్సకుం డా ఉండలంటే డబ్బులిచ్చుకో కొలతలు తగ్గించుకో అంటూ అధికారు లు దుకాణం తెరిచారని బాధితులు మండిపడ్డారు.పోరుమామిళ్లపట్టణంలో సుమారు 24కోట్లరూపాయల తో రోడ్లవిస్తరణపనులుజరుగుతున్నాయి. పట్టణంలో కొంత మేరరోడ్లు విస్తరణ చేశారు. రోడ్డు మధ్య నుండి ఆర్.అండ్.బి నిబంధనలకు90అడుగులుకేటాయింపు జరిగింది. కానీ కొందరు షాపుల యజమానులు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.అందరితో చర్చించి 80అడుగులకుకుదించారు.డ్రైనేజీపనులకోసం తీసినకొలతలతో ఇచ్చిన మార్కింగ్ మేరకు ఆక్రమణలు తొలగించకుండా ఒక చోట 73 కేటాయించారు. మరోచోట 70 అడు గులు ఇంకోచోట తగ్గించి అడుగు లకు కుదించారు. అంతా బాగానే ఉంది కానీ ఫుట్పాత్ కు ఐదు అడు గులు డ్రైనేజీకి 5 అడుగులునిబంధ నల ప్రకారం ఇవ్వవలసి ఉంటే ఫుట్ పాత్ కి ఎక్కడ అవకాశం లేకుండా రోడ్డును వేస్తున్నారు .రోడ్డుకుఇరువై పులా ఉన్న స్ట్రీట్ లైట్లు ఎక్కడికి మారుస్తారన్నది ప్రశ్నార్థం స్ట్రీట్,లైట్లు అమర్చేతందుకు ఎక్కడ స్థలం లేదు ప్రజలు కూడా విమర్శిస్తున్నారు. కాలువజేసిబితోత్రవ్వుచున్నారు.కొలతలమేరకు కాలువ తీయకుండా ఆర్.అండ్.బి. అధికారులు ఇష్టారజ్యం గాతీస్తుండటంతో బాధితులుమండిపడ్డారు. ఒకక్రమంలోడ్రైనేజీఉండాలిగాని,తక్కువ, ఎక్కువ ఎలాచేస్తారని , ఎంతతీసుకున్నారని సోమవారం జరుగుతున్న పనుల దగ్గరకు , ఆర్.అండ్.బి.డిఇ, సలీమ్, ఏ ఈ రజియాలను ప్రశ్నించారు. అంబేద్కర్ సర్కిల్ లో ఉన్నకొలతలకంటే ఎక్కువదూరం షాపులగోడలుకూల్చిపనులుమొదలు పెట్టారు. అదే500మీటర్లుదూరం లో 65 అడుగులుకుదించారు. వారికిమాకుతేడాఎందుకని,అందరికిసమాన కొలతలతో పనులు ఉండాలి కదా అని ప్రశ్నించారు.డబ్బులు ఇస్తే కొలతలు తగ్గిస్తా రు, డబ్బులు ఇవ్వ కుంటే కొలతలు పెంచి ఇబ్బందులు ఎలాపెడతారని మీడియాముందే మండిపడ్డారు. మునుపటిమార్కింగ్, ఇప్పటిమార్కింగ్ లను మీడియాకు చూపించారు.అందరికి సమానకొలతలతో పనులు చేయాలిగాని ఇలా వ్యత్యాసం ఏమిఆశించి చేస్తున్నారని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ " గంగన్న " సెక్రటరీ పణిరావులు డిఇ,ఎఇ, లనునిలదీశారు.వారుఏమిచెప్పాలోతెలియక పొంతలేని సమాధానంచెబుతూ దాటవేసే ప్రయత్నాలు చేస్తున్నారు.ఈవిష యమై డిఇ సలీమ్, ఏ ఈ రజియా లను ప్రశ్నించగా తహశీల్దార్ ఇచ్చిన కొలతల మేరకు పనులు మొదలు పెట్టామని, ఏమైనాఉంటే తహశీల్దార్ ను అడుక్కోండి అంటూ నిర్లక్ష్యంగా, సమాధానంఇచ్చారు. డబ్బులు తీసుకొనికొలతలు కుదించారని వస్తున్నఆరోపణలపై.ప్రశ్నించగా మౌనంవహించారు. శతాబ్దద కాలంగా ఉండాల్సిన విధంగా పనులు చేయకుండా ఇలా చేయడంపైపలువురుఆగ్రహంవ్యక్తం చేశారు. చంద్రశేఖర్ రెడ్డి ను మీడి యా వివరణకోరగారోడ్డువిస్తరణలో కావాల్సినస్థలంకోసంభూసేకరణచేయాలని, ఇందు ప్రైవేటుస్థలంఉంటే భూసేకరణచేసివారికినష్టపరిహారంఆర్.అండ్.బి.అధికారులుచెల్లించాలికానివారుచెల్లించకుండాప్రభుత్వ స్థలం మాత్రమేచూపమన్నారు. అందుకుమేముచూపడంజరిగింది.దీంతోనేఅడ్డదిడ్డంగాకొలతలువచ్చాయని ,వారుభూసేకరణ.చేస్తే ఇన్నిసమస్యలు ఉండవన్నారు. వారికి ఇచ్చిన నిబంధనలమేరకుపనులుచేయాలిగాని, వ్యత్యాసం ఎందుకుచేస్తారన్నారు. వారుమాపై నెట్టడం సమంజసంకాదన్నారు. మాకుఈకోలతలు ఉన్నాయంటే మార్కింగ్ ఇచ్చే వాళ్ళమేనని, చేసేదివాళ్ళుఅన్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూద్దాం.

### కావలి నియోజకవర్గం

# ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న

- ప్రభుత్వ అనుమతులతోనే క్వారీ నడుపుతున్నా
- మనీ స్కామ్ కేసులో దోషిని పట్టుకున్న ఘనత మాది
- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



**నెల్లూరు,ఆగస్టు 26,(నవభూమి)::** ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకొని బ్లూ మెటల్ క్వారీని నడుపుతున్నట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నెల్లూరులోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2007లోనే ప్రభుత్వ అనుమతులతో తాను క్వారీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎన్నో ప్రభుత్వాలు మారినా ఎవరూ అభ్యంతరం చెప్పలేదన్నారు. కానీ 2023లో తాను టిడిపి అభ్యర్థిని అవుతానని తెలిసిన రోజునే, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో క్వారీపై దాడులు జరిగాయని,చట్ట విరుద్ధంగా 143 కోట్లు పెనాల్టీ విధించడం జరిగిందన్నారు.తను హైకోర్టు తలుపులు తట్టగానే ప్రభుత్వం తలదించుకుందని, క్లీన్ చిట్ ఇచ్చిన కూడా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా విమర్శలు చేయకుండా,వ్యక్తిగత స్థాయికి దిగజారిందని మండిపడ్డారు.మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గత కొన్ని రోజులుగా కావలిలో అవాస్తవ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రజాసేవకంటే వ్యాపారాలకు,వ్యక్తిగత లాభాలకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు.డ్రోన్ ల సహాయంతో క్వారీలో తన ఆచూకీ కనిపెట్టాలని చూశారని, రౌడీషీటర్లతో నిరంతరం బెంగళూరు నుండి మాజీ ఎమ్మెల్యే పర్యవేక్షిస్తూ ఉన్నాడని తెలిపారు.83 రోజులు జైల్లో ఉన్న కాకాని కావలికి వచ్చి ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు.కాకాణి నిజాయితీగల నాయకుడివైతే ముందుగా రామిరెడ్డి భూములు,కళాశాలలు, ఆక్రమణలను ప్రజల ముందుంచాలని,ఆ తర్వాత తన క్వారీకి రావాలని,తన రికార్డులు చూపించడానికి సిద్ధంగా ఉన్నానని, తను తప్పు చేస్తే ప్రజల కాళ్లకు తలవంచి క్షమాపణలు అడుగుతానని అన్నారు. మీరు చేసిన అక్రమాల జాబితా కావలి ప్రజలందరికీ తెలుసునని,కావలిలో శాంతిని భంగం చేసే హక్కు ఎవరికీ లేదని హెచ్చరించారు. కావలిలో 70 కోట్ల మనీ స్కామ్ జరిగిందని, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డికి దీనితో సంబంధముందన్నారు. మూడు కోట్ల రూపాయల ఎన్నికల నిధులు సుభాని నుండి మాజీ ఎమ్మెల్యే తీసుకోవడం జరిగిందన్నారు.సుభాని బ్యాంక్ అకౌంట్లు,ఆస్తులు సీజ్ చేయడం జరిగిందని, త్వరలోనే అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.కావలి ప్రజల అభ్యున్నతి కోసం తను త్రికరణ శుద్ధిగా శ్రమిస్తున్నానని,ఒకవైపు సంక్షేమ పథకాలు,మరోవైపు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.టిడిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో కావలి నియోజకవర్గం అభివృద్ధి సాధన దిశగా అడుగులు వేస్తుందన్నారు. ప్రతిపక్షాలు కావలిలో కక్షలు,వర్గాలు రేపడానికి ప్రయత్నిస్తున్నా,ప్రజలు నమ్మడం లేదని తెలిపారు.తనను నమ్మి గెలిపించిన కావలి ఓటర్లందరికీ కృతజ్ఞతలన్నారు. గెలిచి ఏడాది మూడునెలలు పూర్తయ్యాయని,ఈ కాలంలో తన శరీరాన్ని,జీవితాన్ని, వ్యాపారాన్ని, కుటుంబాన్ని పక్కన పెట్టి ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నానన్నారు.కావలి ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పమిడి రవికుమార్ చౌదరి,బీద గిరిధర్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య,అల్లం హనుమంతరావు,బండి శ్రీనివాసులు రెడ్డి, పలగాటి శ్రీనివాసులురెడ్డి,ఆవుల రామకృష్ణ, జ్యోతి బాబురావు,మాలేపాటి నాగేశ్వరరావు, కొండూరు పాలిసెట్టి,పొట్లూరు శ్రీనివాసులు,మహా జన సైన్యం సురేంద్ర, తిరువీధి ప్రసాద్,మొగిలి కల్లయ్య,ఏగూరి చంద్రశేఖర్,దావులూరి దేవకుమార్,ఉప్పుటూరి బాల గురుస్వామి, గంగినేని వెంకటేశ్వర్లుపెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సాంకేతిక పరిజ్ఞానంతో క్యూఆర్ కోడ్‌తో

# కొత్త అలంపాడు గ్రామంలో రైస్ కార్డుల పంపిణీ

- వేలు ముద్ద అవసరం లేదు, రాష్ట్రంలో ఎక్కడైనా బియ్యం తీసుకోవచ్చు
- బియ్యం మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట

**మర్రిపాడు (నవభూమి) న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శకత్వంతో కూడిన మెరుగైన సేవలు అందించే విధంగా క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ రేషన్ కార్డులు అమలు చేస్తున్న సందర్భంగా అల్లం పాడు టిడిపి నాయకులు గుడాల శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ హిమంకాశం, బూత్ కన్వీనర్ ఖాజా హుస్సేన్, సచివాలయ సిబ్బంది వెంకటేష్, ఆధ్వర్యంలో లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా టిడిపి నాయకుడు గుడాల శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ రేషన్ కార్డులు బియ్యం మాఫియా కి అడ్డుకట్ట వేసే విధంగా ఇంక మీదట బియ్యం తీసుకునే లబ్ధిదారులందరూ వేలిముద్రలు అవసరం లేకుండా రాష్ట్రంలో ఎక్కడైనా బియ్యం తీసుకునే వెసులుబాటు కల్పించిందని ఈ సందర్భంగా తెలియజేశారు బూత్ కన్వీనర్ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం చాలా సంతోషమని అర్హులు ఉన్న ప్రతి ఒక్కరికి కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని రాని వాళ్లు అధైర్య పడకుండా వస్తాయని సచివాలయ సిబ్బందితో సహకరించాలని ఎవరికైనా వేలిముద్రలు పడకపోతే ఆధార్ సెంటర్ పోయి కొత్తగా ఎన్రోల్మెంట్ చేర్చుకోవాలని అలాగే వృద్ధులు, వికలాంగులుకు ఇంటికి వచ్చే కార్డులు పంపిణీ చేస్తామని అదేవిధంగా కొత్తగా పరిజ్ఞానంతో క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు కి అలాగే పౌర శాఖ మంత్రివర్యులు మనోహర్ కి అల్లం పాడు గ్రామం తరపున కృతజ్ఞతలు ధన్యవాదాలు చెబుతున్నాం



# దెందులూరు హైస్కూల్లో పర్యావరణానికి హానిచేయని విగ్రహాలతో వినాయక చవితి వేడుకలు



**దెందులూరు ఆగస్టు 26 నవభూమి :** పర్యావరణానికి ఎలాంటి హానికైనటువంటి వినాయకుని ప్రతిమలతో వినాయక చవితి వేడుకలను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ఆనందంతో కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని దెందులూరు శ్రీ గారపాటి హైమావతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లపట్ల విజయకుమార్ అన్నారు. మంగళవారం దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈసీవో కన్వీనర్ కళ్యాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణానికి ప్రకృతికి హానిచేనటువంటి వినాయకుని బొమ్మలను విద్యార్థులకు హెచ్ఎం వడ్లపట్ల విజయకుమార్, ఈ సి ఓ కళ్యాణి విద్యార్థులకు మట్టి బొమ్మలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దెందులూరు నియోజకవర్గ ప్రజలకు వినాయక శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఆలపాటి



**దెందులూరు ఆగస్టు 26 నవభూమి :** దెందులూరు నియోజకవర్గ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు వినాయక చవితి శుభాకాంక్షలు దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి మండూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దెందులూరు నియోజకవర్గ ప్రజలందరికీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి కి వినాయక శుభాకాంక్షలను కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి శుభాకాంక్షలు తెలిపారు.

# సేవకు మారుపేరు మదర్ థెరిస్సా

### వైసిపి నేత రమణారావు



**అమలాపురం ఆగస్టు26(నవభూమి ప్రతినిధి):** సేవకు మారుపేరు ప్రేమకు ప్రతిరూపంగా ప్రపంచాన్ని దయ కరుణతో నింపిన మదర్ థెరిస్సా ప్రపంచానికే ఆదర్శనీయమూర్తి అని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అన్నారు.అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం మదర్ థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిస్సా చిత్రపటానికి రమణారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.తన దేశం కాని భారతదేశంలో ఎంతోమంది అనాథలను అభాగ్యులను కుష్టు రోగులను తన సొంత కుటుంబీకులుగా భావించి అక్కున చేర్చుకుని సేవలందించిన మదర్ థెరిస్సా చరిత్రలో చిరస్మరణీయురాలుగా మిగిలిపోతారని కొనియాడారు. కార్యక్రమంలో భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఉప్పలగుప్తం వైసిపి ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పరమట రాజశేఖర్,పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీనివాసరావు,గంటా లక్ష్మీప్రసాద్, నేలపూడి సుగంధ కుమార్,కుంచే అర్జున్,పరమట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడు ఎనుముల వెంకటేశ్వరరావు పార్థీవ దేహానికి ఘన నివాళులు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా నందిరాజు తోట గ్రామంలో స్వర్గస్తులైన ఎనుముల వెంకటేశ్వరరావు పార్థీవ దేహం పై మాజీ సైనికుల తో కలిసి మువ్వన్నెల జాతీయ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి గౌరవ వందనం చేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. స్వర్గీయ మాజీ సైనికులు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేసి, ఎలాంటి అవసరం ఉన్నా సంప్రదిస్తే అన్ని వేళలా అండగా ఉంటాము అని భరోసా ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర. నివాళులు అర్పించిన వారిలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ పీటా సారధి, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు ఎం ఏడుకొండపరావు, కె ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు, బాలా వెంకట కృష్ణా రెడ్డి, బోలగాని శ్రీనివాసరావు మొదలగు వారు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
బుధవారం
27 । ఆగస్టు । 2025

# వర్షాకాలంలో దోమల పట్ల జాగ్రత్తగా ఉండండి




**దెందులూరు ఆగస్టు 26 నవభూమి :** వ్యాధుల నిర్మూలనలో మగ ఆరోగ్య కార్యకర్తల పాత్ర చాలా కీలకమైనదని కాబట్టి ఆరోగ్య కార్యకర్తలు కష్టపడి పనిచేసి వైద్య ఆరోగ్య శాఖ కి మంచి పేరు తీసుకురావాలని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జె అమృతం సూచించారు స్థానిక ఏలూరు వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశ మందిరములో మగ ఆరోగ్య కార్యకర్తలకు ఒకరోజు ఓరియంటేషన్ ట్రైనింగ్ లో లో పాల్గొని %ణవీనూ% మాట్లాడుతూ పోలియో, మశూచి బోదకాలు , కలరా మొదలు గు వ్యాధులు నిర్మూలనలో మగ ఆరోగ్య కార్యకర్తల పాత్ర కూడా ఉందని భవిష్యత్తులో మలేరియా నిర్మూలన, డెంగ్యూ జ్వరాల నిర్మూలన కీలక పాత్ర పోషించాలని ముఖ్యంగా దోమలు ద్వారా వచ్చే వ్యాధులు, నీళ్ల ద్వారా వచ్చే వ్యాధులు అరికట్టలో క్రియశీలకంగా వ్యవహరించాలని దోమల లార్వా అరికట్టు లోను, జ్వరాలు అరికట్టట్లను, టైఫాయిడ్, అతి సారం, ఇతర డిపార్ట్మెంట్ల సహకారం తీసుకొని పనిచేయాలని, ఫ్రైడే డ్రై డే కార్యక్రమం లోను, వెక్టర్ కంట్రోల్ హైజిన్ యాప్ అప్లోడ్ లోను, పరిసరాల పరిశుభ్రత విషయంలోనూ మగ ఆరోగ్య కార్యకర్తల బాధ్యత తీసుకోవాలని సూచించారు జిల్లా మలేరియా అధికారి పీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం మలేరియా జ్వరం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వాడే మందులు గూర్చి దోమల నిర్మూలనకు ఉపయోగించే మందులు గూర్చి వివరించారు ఫాగింగ్ మిషన్, స్ప్రేరాప్ పుంపు, నాప్సక్ పంపు పనిచేయు విధానము వివరించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు, పందిరి శ్రీనివాసరావు ఏలూరు జిల్లా పరిధిలోని సభ్ యూనిట్ అధికారులు, హెల్త్ సూపర్వైజర్స్ 110మంది మగ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# వడ్డీలు అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఘంటసాల వెంకటలక్ష్మి





**దెందులూరు ఆగస్టు 26 నవభూమి :** విజయవాడ ఆంధ్రప్రదేశ్ బిసి వెల్ఫేయిర్ ఆఫీస్ లో ఆంధ్రప్రదేశ్ వడ్డీలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసి డా ఘంటసాల వెంకటలక్ష్మి బాధ్యతలు చేపట్టారు.. బిసి మహిళగా 2019లో దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు సిటు ఇచ్చి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యవర్గంలో నాకు రాష్ట్ర కార్యదర్శి గా నాకు అవకాశం కల్పించిన ప్రజా నాయకుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు వడ్డీ కార్పొరేషన్ చైర్ పర్సన్‌గా నా మీద నమ్మకంతో కూటమి ప్రభుత్వం లో నాకు పదవి బాధ్యతలు అప్పగించిన జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, సీఎం చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు వడ్డీ కులం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను అన్నారు గత ప్రభుత్వంలో వడ్డీ కార్పొరేషన్ పదవి కేవలం అలంకరణ గా మాత్రమే ఆ పదవిని చూసారు కూటమి ప్రభుత్వం లో ఇచ్చిన పదవినీ వడ్డీ కుల అభివృద్ధి కోసం పని చేస్తాను అన్నారు అన్ని గ్రామాలు తిరిగి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారం అయ్యేల నేను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను అని ఘంటసాల వెంకటలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా పలువురు వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మికి బోకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# విఘ్నాలు తొలగి సుఖ సంతోషాలు వెల్లివిరియాలి



**అనంతపురం, ఆగస్టు 26 నవభూమి:** "తొలి పూజలు అందుకునే గణనాథుడి అనుగ్రహం పొందితే సర్వ విఘ్నాలు తొలగుతాయి. మనం చేపట్టే అన్ని కార్యాలు విజయవంతం అవుతాయి. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగ జరుపుకుని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి" అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆకాంక్షించారు. వినాయక చవితి పురస్కరించుకుని ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నిండేలా విఘ్నేశ్వరుడి దీవెనలు లభించాలని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా ప్రజలంతా శాంతి, సామరస్యాలతో జీవించేలా విఘ్నేశ్వరుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోవాలని, ప్రజలందరికీ విజయాలు సిద్ధించాలని అనంత తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణహితంగా వినాయక చవితి ఉత్సవాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని పేర్కొన్నారు.

# సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా బ్యాగుల పంపిణీ



**బాపట్ల - నవభూమి :** మంగళవారం ఉదయం పురపాలక సంఘ కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధం లో భాగంగా సహృదయ ఫౌండేషన్ వారు ప్రజలకు ఉచితంగా బ్యాగులు తయారుచేసి కమీషనర్ జి. రఘునాథ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సకల కోటి మానవాళికి ప్లాస్టిక్ వల్ల అనేక నష్టాలు వాటిల్లుతున్నాయని ఈ ప్లాస్టిక్ వలన అనేక దుష్పరిణామాలు ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రమాదకరమైన క్యాన్సర్ లాంటి వ్యాధులుప్రభలే వచ్చే అవకాశం ఉన్నందున దయచేసి ప్రజలందరూ కూడాను స్వచ్ఛందంగా ప్లాస్టిక్ ను నిషేధించి వినాయకచవితి సందర్భంగా గణనాధుని సాక్షిగా ప్రతిజ్ఞ బూనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ ఎస్. ఎస్.అర్. కృష్ణా రెడ్డి ,శానిటరీ ఇన్స్పెక్టర్ సి హెచ్. కరుణా ,బి.బాబు నాగేంద్ర ,రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ శ్రీ రామ శర్మ , మోహన్ ,వల్లి , కృష్ణప్రియ , కాళిదాసు , మామిడి రాజశేఖర్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన

**బాపట్ల - నవభూమి :** బాపట్ల బాల్య వివాహాలు, మైనర్ పిల్లలు గర్భం ధరించడం ద్వారా జరిగే నష్టాల గురించి బాపట్ల మండల న్యాయ సేవాధికార కమిటీ ప్యానల్ లాయర్ దగ్గుమల్లి కిరణ్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైనర్లు కి బాల్య వివాహాలు పట్ల ఎదురయ్యే చట్టపరమైన సమస్యల గురించి బాపట్ల మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ కే. శ్యాంబాబు ఆదేశాల మేరకు బాపట్ల టౌన్ లోని ఆంధ్ర కేసరి నగర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు పొందుగుల ప్రసాద్, నల్లమోతు శామ్యూల్ జాన్సన్ పాల్గొన్నారు.



## అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా

# పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నాం



**బాపట్ల - నవభూమి :** జిల్లా ఎస్పీ తుషార్ డూడి బాపట్ల జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఆగస్టు 27వ తేది బుధవారం జరగబోయే వినాయక చవితి పర్వదినాన్ని జిల్లా ప్రజలు భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహల మధ్య, మత సామరస్యాన్ని పాటిస్తూ ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ వినాయక చతుర్థి ప్రతి ఒక్కరి జీవితాల్లో సకల శుభాలు కలిగించాలని, ఎటువంటి విఘాతం లేకుండా ప్రజల తలపెట్టిన కార్యాలు సాఫల్యం పొందాలని, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా పోలీస్ శాఖ సూచనలు, ఆదేశాలను పాటించాలని సూచించారు. పబ్లిక్ ప్రదేశాలలో పందిళ్లు లేదా మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని, సింగిల్ విండో విధానంలో %ఫ్ట్రజూం://+ఖఅవంస్ట్రఖ్యఖజ.అవ్% అను వెబ్సైట్ ద్వారా అనుమతులను సులభంగా పొందవచ్చని చెప్పారు. పందిళ్లు/మండపాలలో అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ వైరింగ్ సక్రమంగా చేయించుకోవాలని సూచించారు. ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో జాగ్రత్త వహించాలన్నారు. అలాగే అగ్నిమాపక మరియు విద్యుత్ శాఖల సూచనల మేరకు ఇసుక, నీళ్లు వంటి అవసరమైన సదుపాయాలను ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.పందిళ్ల వలన ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని, అధిక ధ్వనులు సృష్టించే పరికరాలను వినియోగించరాదని తెలిపారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద ఉత్సవ కమిటీ ప్రతినిధులు తప్పనిసరిగా కాపలా వహించాలని, విలువైన వస్తువులు మండపాలలో ఉంచరాదని సూచించారు. ఇతర మతాలను లేదా వ్యక్తులను కించపరిచే విధంగా మాట్లాడరాదని, రెచ్చగొట్టే లేదా ప్రజాశాంతి భంగం కలిగించే చర్యలకు పాల్పడరాదని హెచ్చరించారు. అదేవిధంగా అసభ్యకర నృత్య ప్రదర్శనలు నిర్వహించరాదని తెలిపారు. జిల్లాలోని వినాయక మండపాల ఏర్పాట్లలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రశాంతమైన వాతావరణంలో పండుగ నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ 100, 112 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. వినాయక మండపాల ఏర్పాట్లలో కమిటీ సభ్యులు నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని, వినాయక చవితి రోజు నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

## వినాయక ఉత్సవాల్లో

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- పోలీస్ అనుమతితో విగ్రహాల ఏర్పాటు చేసుకోవాలి
- డీజే లు రికార్డ్ డాన్సులు నిషేధం
- ఆత్మకూరు డిఎస్పి కె వేణుగోపాల్



**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 26:** వినాయక విగ్రహాల ఏర్పాటులో నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూర్ డిఎస్పి కె వేణుగోపాల్ సిఐ వేమారెడ్డి తెలిపారు.ఆత్మకూరు పోలీస్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని వారు తెలిపారు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న సిఐ కార్యాలయంలో ఆత్మకూరు ఇంచార్జ్ సిఐ వేమారెడ్డి ఆత్మకూరు ఎస్సై జిలానీలతో కలిసి డి.ఎస్.పి వేణుగోపాల్ విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆత్మకూరు డివిజన్ ప్రాంత ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక విగ్రహాల ఏర్పాటు అనుమతి కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ లో విగ్రహ ఏర్పాటు వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. మంగళవారం వరకు డివిజన్ పరిధిలో డివిజన్ పరిధిలో 655 మంది ఉత్సవ నిర్వాహకులు నమోదు చేసుకున్నారని అందరికీ అనుమతులు ఇచ్చామన్నారు. నిర్వాహకులు సంబంధిత పోలీస్ స్టేషన్ ద్వారా అనుమతులు పొంది భక్తి పార్వసంగా పవిత్రంగా పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు అనుమతుల కోసం నమోదు చేసుకున్న 655 విగ్రహాలు ఏర్పాటు కు అనుమతి ఇవ్వడం జరిగింది అని ఆయన తెలిపారు.దరఖాస్తు చేసుకున్న నిర్వాహకులు విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతంలో మద్యం సేవించడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, డీజే లు పెట్టడం,చిందులు, అశ్లీల నృత్యాలు చేయడం నిషేధమన్నారు. విగ్రహాలు పెట్టిన ప్రాంతంలో ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకుల దే నని అన్నారు. వినాయక విగ్రహ కమిటీ ఏర్పాటు చేసుకొని భక్తితో పండగ నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి .వేణుగోపాల్ తెలిపారు.. విగ్రహాలు ఏర్పాటు చేసిన మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అవసరమైన ఫైర్ సేఫ్టీ విధానాలు అవలంబించాలని సూచించారు.. పవిత్ర వాతావరణంలో పండగను నిర్వహించుకోవాలని గొడవలు సృష్టించాలని చూసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సిఐ వేమారెడ్డి హెచ్చరించారు. డీజే లకు రికార్డ్ డాన్స్ లకు ఎవరికీ అనుమతి ఇవ్వలేదని నిబంధనలు అతిక్రమించి వేసిన వారిపై చర్యలు ఉంటాయన్నారు.

## యానాది గిరిజన కుటుంబాలకు అండగా

# పటేల్ నగర్ యానాది మహానాడు

- పటేల్ నగర్ యానాది మహానాడు రాష్ట్ర అధ్యక్షులుగా చౌటూరు శీనయ్య
- పటేల్ నగర్ యానాది మహానాడు నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు
- పటేల్ నగర్ యానాది మహానాడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటన




**నెల్లూరు,ఆగస్టు 26,(నవభూమి)::** యానాది గిరిజనులు అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉన్నారని.. యానాది గిరిజనులకు కొంతమందికి కనీసం రాష్ట్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు కూడా అందడం లేదని.. అటువంటి వారిని గుర్తించి.. ఆధార్ కార్డులు,రేషన్ కార్డులు మంజూరు చేసేలా.. అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి.. యానాది గిరిజన కుటుంబాలకు పటేల్ నగర్ యానాది మహానాడు నూతన రాష్ట్ర కమిటీ అండగా ఉంటుందని పటేల్ నగర్ యానది మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చౌటూరి శీనయ్య పేర్కొన్నారు.నెల్లూరు నగరంలోని వెన్నెలకంటి రాఘవయ్య భవనంలో పటేల్ నగర్ యానాది మహానాడు రాష్ట్ర కమిటీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. పటేల్ నగర్ యానాది మహానాడు రాష్ట్ర అధ్యక్షులుగా చౌటూరి శీ నయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నంబూరి నాగ బాబు,రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా కల్లూరు చెంచయ్య,రాష్ట్ర సెక్రెటరీగా చెవుటూరు మురళి, రాష్ట్ర ట్రెజరర్ గా కోనేటి లావణ్య, రాష్ట్ర మహిళా మండలి అధ్యక్షురాలుగా పొట్లూరి అలేష,రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షులుగా చల్లంచర్ల శీనయ్య,రాష్ట్ర మహిళా సెక్రెటరీగా రాపూరు రమాదేవి, రాష్ట్ర సెక్రెటరీలుగా నంబూరి నాంచారమ్మ,చేవూరు శీనయ్య,నంబూరి చంద్రమ్మ.. ఈ నూతన రాష్ట్ర కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా పటేల్ నగర్ యానాది మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చౌటూరు శీనయ్య మాట్లాడుతూ పటేల్ నగర్ యానాది మహానాడు నూతన రాష్ట్ర కమిటీలో ఎన్నికైన సభ్యులందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో యానాది గిరిజనులకు కనీసం సరైన వసతులు లేక వసతులు లేక రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో జీవనం సాగిస్తున్నారన్నారు. యానాది గిరిజనుల జాతికి అభివృద్ధి,సంక్షేమం అందే విధంగా పటేల్ నగర్ యానాది మహానాడు రాష్ట్ర కమిటీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. యానాది గిరిజనులకు ఏ సమస్య ఉన్న నూతన రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకొని వస్తే.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పటేల్ నగర్ యానాది మహానాడు రాష్ట్ర కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణాన్ని కాపాడటం మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం

**బాపట్ల - నవభూమి :** అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం బాపట్ల పట్టణం లో శ్రీ క్షీర భావనారాయణ స్వామి ఆలయం దగ్గర ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ప్రారంభించారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పర్యావరణాన్ని కాపాడడానికి మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు... భక్తులు పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను మాత్రమే పూజించాలని తద్వారా పర్యావరణ పరిరక్షించుకోవడానికి ఎంతగానో దోహద పడుతుందని మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను పూజించడం మన సంప్రదాయం, దానిని మనం తూచా తప్పకుండా ఆచరించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని తెలిపారు. ముందుగా అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, ఫౌండేషన్ సభ్యులు గొర్ల ఆంజనేయులు, చేజర్ల సతీష్, ఆరుమళ్ళ సుధాకర్ రెడ్డి,బిజెపి నాయకులు బాబు నాగేందర్, పాల్గొన్నారు.



# గణపతి నవరాత్రోత్సవాలు సంతోషంగా జరుపుకోవాలి



**పర్చూరు, ఆగస్టు 26 (నవభూమి)** విజయ గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరూ ఐక్యమత్యంతో ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు ఆయన వినాయక చతుర్థి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం, విజయానికి ప్రతీక అని గణపతి ఆశీస్సులతో ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలన్నారు.సమాజంలో ఐక్యత, సౌభ్రాత్రుత్వం, సమగ్ర అభివృద్ధి నెలకొనేలా ఈ పండుగ తోడ్పడాలన్నారు. గణేష్ ని ఆశీస్సులతో అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంపదను నింపాలని ఆకాంక్షించారు. గణేష్ చతుర్థి సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతలకు ప్రతీక అన్నారు. ప్రతి వాడలో ప్రతి గడపలో ప్రతి వీధిలో పండుగ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ప్రగతి సారధి ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తూ, ప్రజలకు సంక్షేమానికి బాటలు వేస్తుందన్నారు. ప్రతి రైతు, ప్రతి కూలీ, ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా ప్రభుత్వం అద్భుత రూపకల్పనలతో అభివృద్ధి దిశగా కృషి చేస్తోందన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం గణపతి నిమజ్జనాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించటం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. ప్రజలు సంతోషం, శాంతి, అభివృద్ధి, ఐశ్వర్యాలతో నిండిన కొత్త ఆరంభాలు సాధించాలని, విఘ్నేశ్వరుడు అందరికీ శక్తి, ధైర్యం ప్రసాదించాలని వేడుకున్నారు.వినాయక చవితి వేడుకలను రాజకీయాలకతీతంగా భక్తి భావంతో ఐక్యతతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ




**బాపట్ల - నవభూమి :** మంగళ వారం ఉదయం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఒంగోలు వారి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి చేతుల మీదుగా ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరు కృషి చేయాలని అన్నారు.వినాయక చవితి పర్వదినం సందర్భంగా రసాయనాలతో తయారు చేసే వినాయక ప్రతిమలు వాడకంతో జల కాలుష్యం పెరిగిపోయి పర్యావరణం దెబ్బతింటుందని, దానికి బదులుగా ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాలను ఉపయోగించాలని అన్నారు.పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలుపుతూ ప్రజలకు మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్ వై.భాస్కర్ వర్మ , ప్రొటెక్ట్ ఎన్జీవో మెంబర్ చంద్రారెడ్డి , ఐటిసి నుండి ఎం ఎస్ ఎన్ రెడ్డి , రెడ్డి క్రాస్ సొసైటీ కార్యదర్శి నారాయణ భట్టు ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్ర చర్ల హరి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

**అనంతపురం ఆగస్టు 26 నవభూమి :** వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ పండుగను జరుపుకోవాలని సదుద్దేశంతో బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచర్ల హరి ఆధ్వర్యంలో దాదాపు 200 వినాయకుల మట్టి విగ్రహాలు ప్రత్యేకంగా చేపించి అనంతపురం టవర్ క్లాక్ నందు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్ర చర్ల హరి మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రజలందరికీ వినాయక వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూగత ఐదు సంవత్సరాలుగా ప్రతి వినాయక చవితి మనతోపాటు ప్రజలందరూ ఘనంగా పండుగను జరుపుకోవాలని ముఖ్య ఉద్దేశంతో మట్టి విగ్రహాలు తయారు చేయించి పంచడం జరుగుతుందని, తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా మట్టి వినాయకుల పూజించడం వలన పర్యావరణాన్ని కాపాడడంలో భాగంగా ప్రత్యేకంగా మట్టి వినాయకుల పంచడం జరుగుతుందని తెలియజేస్తూ రాష్ట్ర ప్రజలందరూ వినాయక చవితి భక్తితో ఘనంగా జరుపుకోవాలని గణేష్ ని దీవెనలు తోరాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు.





## దెందులూరు నియోజకవర్గ స్థాయిలో దివ్యాంగుల కోసం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు, ఆగస్టు 26 నవభూమి :** ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గ పరిధిలోని ఎంతోమంది దివ్యాంగులు ఫించన్లు సహా పలు ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాలు అందుకోవటం కోసం సదరం స్లాట్ బుక్ చేసుకోవడం జరిగిందని, అదేవిధంగా మరింతమంది దివ్యాంగులు ఎదురుచూస్తూ ఉన్నారని, వీరందరికీ కూడా మరింత వెసులుబాటు కల్పించే లాగా దెందులూరు నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగుల కోసమే ప్రత్యేకంగా ఒక సదరం క్యాంపును ఏర్పాటు చేసేలాగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ గారి దృష్టికి ఈ అంశాన్ని తీసుకు వెళ్ళడం జరిగిందని, త్వరలోనే నియోజకవర్గస్థాయి సదరం క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ నేపథ్యంలో సంబంధిత సచివాలయాల సిబ్బంది క్షేత్రస్థాయిలో తమ పరిధిలోని దివ్యాంగుల స్థితిగతులను వారి అప్లికేషన్ స్థితిని అదేవిధంగా వారికి పూర్తిస్థాయి సమాచారాల్ని అందిస్తూ వారి వివరాలను నమోదు చేసుకుని సిద్ధంగా ఉండాలని, నివేదికలను ఉన్నతాధికారులకు అందించాలని తద్వారా త్వరలోనే కలెక్టర్ గారితో సంప్రదించి ఒక తేదీని ఖరారు చేసి నియోజకవర్గస్థాయి సదరం క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు..ఈ సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ రాజు, %ూవీజ% ఛైర్పర్సన్ గారపాటి రామ సీత, పెదపాడు ఎమ్మార్వో కృష్ణ జ్యోతి సహ నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, పలు సొసైటీల అధ్యక్షులు, కూటమి నాయకులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## క్విజ్ పోటీల్లో రెండో ర్యాంకు సాధించిన గౌసియా







**అనంతపురం ఆగస్టు 26 నవ భూమి:** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలో అనంతపురం జిల్లా తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ ఎం పి సి మొదటి సంవత్సరం చదువుచున్న డి. గౌసియా రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించటం జరిగింది. జిల్లా స్థాయిలో ఈ నెల 23 న నిర్వహించిన క్విజ్ పోటీలో గౌసియా 2వ స్థానంలో నిలిచింది.రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి పొందిన సందర్భంగా బాలికకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈబి దేవి, జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, జిల్లా వొకేషనల్ ఎడ్యుకేషన్ అధికారి ప్రాంతీయ పర్యవేక్షక అధికారి వెంకట రమణ నాయక్ బహుమతి సాధించిన గౌసియా ను, తాడిపత్రి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులను అభినందించారు. సెప్టెంబర్ నెలలో జరిగే జాతీయ స్థాయి క్విజ్ పోటీలలో ఈ బాలిక రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు.

## జోరు వానలోను భక్తుల భక్తి ప్రదర్శన

### ఘనంగా మోద కొండమ్మ అమ్మవారి 101 ఘటాల పండుగ



**మాడుగుల ఆగస్టు 27 నవభూమి:** ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పండుగ మహొత్సవాన్ని వర్షాన్ని లెక్కచేయకుండా భక్తులు భక్తి శ్రద్ధలతో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆమె ఈ ప్రాంత ప్రజలను కాపాడుతూ , కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి గా పేరుగాంచారు.ఈ సందర్భంగా మాడుగుల గ్రామం మోదమాంబ కాలని కి చెందిన తుంపాల తాతీలు దంపతులు 101 ఘటాల పండుగ నిర్వహించారు.అమ్మవారికి జోరు వర్షం కురుస్తున్న లెక్కచేయకుండా భారీ మందుగూడు సామాగ్రి తో డప్పు వాయిద్యాల నడుమ పండుగ చేసి మొక్కు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు భక్తులు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమం లో భక్తులు అధికంగా పాల్గొన్నారు.

## భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

### 1000 మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



**మాడుగుల ఆగస్టు 27 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కోరుతూ మాడుగుల కు చెందిన భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు టి వెంకట రాజారాం మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలు పూజించాలని సూచించారు.మట్టి వినాయక ప్రతిమలు పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ కు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.గత 12 సంవత్సరాలుగా ఇదే విధంగా పర్యావరణ పరిరక్షణ కు పాటు పడుతూ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులను గ్రామ పెద్దలు అభినందించారు.ఈ కార్యక్రమం లో 1000 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ యడ్ల కళావతి,జడ్పిటిసి కిముదు రమణమ్మ,మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు,జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు శ్రీనాధు శ్రీనివాసరావు, టిడిపి మండల కార్యదర్శి పుప్పాల రమేష్, వడ్డీ రాజ్ కుమార్,భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు శ్రీ విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్పోర్ట్స్ కల్చరల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏంబి మహేష్ బాబు



**అనంతపురం ఆగస్టు 26 నవభూమి:** నరేంద్రమోడీ విచార మంచ్ వారి సమాచారం మేరకు ఆంధ్ర ప్రదేశ్ లో అనంతపురం జిల్లా వాసి ఎం.బి. మహేష్ బాబు కు వారి సేవను గుర్తించి నేషనల్ స్పోర్ట్స్అండ్ కల్చరల్ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా అరుదైనపదవి కేటాయించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ విచారమంచ్ నియమితులైనారు అని జాతీయ నేషనల్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెల్ నేషనల్ ప్రెసిడెంట్ మహేష్ బాబు ని రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంలో స్పోర్ట్స్ అండ్ కల్చర్ మీద తన విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తానని నేషనల్ అధ్యక్షులు నిర్మల్ జి కి అలాగే నేషనల్ సెక్రెటరీ సుప్రజా గారికి ధన్యవాదాలు తెలిపారు.

### ఎరువులు, పురుగు మందులు కొరత లేకుండా

## ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకోవాలి











**బాపట్ల - నవభూమి :** ఎరువులు, పురుగు మందులు కొరత లేకుండా ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం, యాజలి, దుండివారిపాలెం గ్రామాలలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. రైతులకు అవసరమైనంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. కర్లపాలెం మండలం మన గ్రోమర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. దుకాణంలోకి వెళ్లి ఇప్పటివరకు వచ్చిన ఎరువులు, విక్రయాలపై ఆరా తీశారు. సంబంధిత దస్త్రాలు, విక్రయాలు జరిగిన బిల్లులను ఆయన నిశితంగా పరిశీలించారు. యూరియా, డిఏపి కావాలని రైతుల నుంచి డిమాండ్ ఉందని చెప్పడంతో దుకాణానికి సంబంధించిన గోదామును కలెక్టర్ పరిశీలించారు. కర్లపాలెం మండలానికి విడుదలైన ఎరువులు, పురుగుమందులు, దుకాణంలో ఉన్న నిల్వలను ఆయన పరిశీలించారు. 500 టన్నుల యూరియా అవసరం కాగా, 950 టన్నుల యూరియాను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. రైతులకు అవసరమైనన్ని విత్తనాలు, యూరియా, డిఏపి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎక్కడైనా కృత్రిమ కొరత సృష్టించిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు.కొనుగోలు కేంద్రం పరిశీలన బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా రైతుల నుంచి కొనుగోలు చేస్తామని కలెక్టర్ వెంకట మురళి స్పష్టం చేశారు. తొలుత కర్లపాలెం నల్లమోతువారిపాలెంలోని ఎఫ్ సి ఐ గోదాములో ఏర్పాటుచేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బ్లాక్ బర్లీ ని కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. బయ్యర్లు రైతుల పట్ల కఠినంగా వ్యవహరించరాదని, దయాహృదయం కలిగి ఉండాలని సూచించారు. రైతులకు నష్టం లేకుండా పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. మీరు విద్యార్థి దశలో ఎలా చదివారో... అలానే విద్యార్థులను ఇష్టంగా చదివించాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. యాజిలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించడంతోపాటు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని ఆయన స్వయంగా తిని విద్యార్థులతో మాట్లాడారు. ఆ పాఠశాలలో 252 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా మధ్యాహ్న భోజన సమయంలో అక్కడకు చేరుకుని పరిశీలించారు. ప్రతిరోజు ఇలానే భోజనం పెడుతున్నారా, రుచిగా ఉంటుందా, నాణ్యతతోనే తయారు చేస్తున్నారా... అంటూ బాలికల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలు ఉంటే ఫిర్యాదు పెట్టెలో మీ అర్జీని వేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠాలు బాగా చెబుతున్నారా మీకు అర్థమవుతుందా, మీకు అర్థమయ్యేలా విద్యా బోధన ఉంటుందా... అంటూ విద్యార్థినీలు ఎం రత్నశ్రీ, ధనలక్ష్మి నుంచి వివరాలు రాబట్టారు. తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు. మీరు బాగా చదివి ఉపాధ్యాయ వృత్తి లోకి ఎలా వచ్చారో అదే స్ఫూర్తితో విద్యార్థులను చదివించండి. విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలి, వారికి కెరియర్ గైడెన్స్ గురించి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మీరు బాటలు వేయాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.రైతు ఉత్పత్తి సహకార సంఘం పరిశీలన ప్రజల ఆరోగ్యం దృష్ట్యా సేంద్రియ వ్యవసాయం సాగు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకాన్ని తగ్గించాలని కోరారు. రైతు ఉత్పత్తి సహకార సంఘం ఎరువుల కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఆ సంఘం పరిధిలో సభ్యులుగా ఉన్న రైతుల సంఖ్య, కేటాయించిన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల వివరాలపై ఆయన ఆరా తీశారు. యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందరాదన్నారు. ముందుగానే సాగునీరు విడుదలవుతున్నందున పంటల సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వ్యవసాయ శాఖ మార్క్ ఫెడ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా అందుబాటులో ఉన్న విషయాన్ని రైతులకు తెలిసేలా అన్ని గ్రామాలలో ప్రచారం చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరం మేరకు ఎరువులు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. స్వామిత్వ సర్వే సరిగా చేయండి స్వామిత్వ సర్వే పక్కాగా చేయాలని కలెక్టర్ తెలిపారు. కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామంలో స్వామిత్వ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 211 గ్రామాలలో సర్వే జరుగుతుండగా సాంకేతిక యంత్రాల అవసరతను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సర్వే సిబ్బంది పనితీరు సరిగా లేదన్నారు. డ్రోన్ ద్వారా చేసిన సర్వే, మ్యాపింగ్ ప్రక్రియకు క్షేత్రస్థాయిలో నిర్వహించే సర్వేకు స్వల్ప తేడా ఉండడంపై ఆరా తీశారు. సాంకేతిక సమస్యలు, తేడాలు ఉండరాదని హెచ్చరించారు. అధికారులలో సమన్వయం కొరవడటంతో సర్వే జరుగుతున్నప్పటికీ సాంకేతిక సమస్యలు వస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. వాటిని పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా చూడాలని హెచ్చరించారు.అంగన్వాడీ కేంద్రం పని తీరుపై అసహనం అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో విద్య బోధన జరగాలని కలెక్టర్ వెంకట మురళి సూచించారు. కర్లపాలెం మండలం కర్లపాలెం ఎంఎన్ రాజుపాలెంలోని కోడ్ నెంబర్-128 అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రీ స్కూల్ నిర్వహణపై ఆరా తీశారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు పౌష్టిక ఆహారం పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, ఎదుగుదల గురించి వివరాలు అడిగారు. అంగన్వాడి కార్యకర్త, ఆయాలతోనూ ఆయన మాట్లాడారు. ఆట పాటలతో ఎలా విద్యా బోధన అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కార్యకర్త అడిగిన ప్రశ్నలకు చిన్నారులు సరిగా స్పందించకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. చిత్తశుద్ధితో పనిచేయాలని, చిన్నారులకు ఆటపాటలతో విద్యా బోధన చేయాలని హెచ్చరించారు.ఆయన వెంట ఆర్డిఓ పి గ్లోరియా, వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి పండుగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని కోరారు.

## దివ్యాంగుల జీవితాలతో రాజకీయం తగదు: బిఆర్. గౌస్



**ఒంగోలు, ఆగస్టు 26 (నవభూమి)** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం దివ్యాంగులపై అన్యాయం చేస్తోందని, వారి పెన్షన్లను అనర్హత పేరుతో రద్దు చేయడం దారుణమని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ తీవ్రంగా విమర్శించారు."వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు వారి జీవితాల్లో చీకటి నింపుతోంది. కనీస మానవత్వం లేకుండా, కనికరం లేకుండా దివ్యాంగుల పెన్షన్లను రద్దు చేయడం క్రూరం" అని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎరువుల షాపుల్లో తనిఖీ

**ఉరవకొండ నవభూమి:** విడపనకల్లు మండలంలో గడేకల్లు గ్రామములో దుర్గా ఎంటర్ప్రైజెస్ శ్రీరామ్ ట్రేడర్స్ మల్లేశ్వర ఫర్టిలైజర్స్ షాపులలో తనిఖీ చేయడం జరిగింది యూరియా డి ఏ పి మరియు కాంప్లెక్స్ నిలువలను పరిశీలిస్తూ యూరియా కొరత లేకుండా రైతులకు ప్రతి రైతుకు రెండు బస్తాలు చొప్పున ఇవ్వాలని ఏవో పిన్ అయ్యా తెలియజేశారు ఎంఆర్పి రేట్లు కన్నా ఎక్కువగా అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు యూరియా కొరత లేకుండా రైతు సేవా కేంద్రాలలో నిల్వ చేస్తామని వ్యవసాయ అధికారి పిన్నయ్య రైతులకు తెలియజేశారు



## పర్యావరణహితంగా వినాయక చవితి జరుపుకోవాలి



**అనంతపురం ఆగస్టు 26 నవభూమి:** ప్రజలంతా పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను జరుపుకోవాలని మాజీ కార్పొరేటర్ టిడిపి జిల్లా మహిళా నాయకురాలు బల్లా పల్లవి పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలకు ఆమె వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ సకలశుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని కోరుకున్నారు.వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలన్నారు. అందరికీ సంతోషాన్ని కలిగించే వినాయక చవితి పండుగ... పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా ఉండకూడదన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసేటప్పుడు, అలాగే నిమజ్జనం సమయంలో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలందరికీ మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వం ఇచ్చే నిధులను కుటుంబానికి సక్రమంగా ఉపయోగించుకోండి



**పుట్టపర్తి ఆగస్టు 26 నవభూమి:** ప్రభుత్వం మంజూరువేసిన ముఖ్య మంత్రి సహాయనిధి ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి ఉపయోగపడే విధంగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లబ్ధిదారులకు సూచించారు.పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన అంజినమ్మ ,వెంకటశివారెడ్డి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.1,31,752 ల ఆర్థిక సహాయాన్ని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తూ ఆ కుటుంబం ఆర్థికంగా ఎదగడానికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 150 మందికి పైగా సుమారు రూ.2 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పేదలకు అందజేసినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరూ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లబ్ధిదారులకు సూచించారు.

## రాష్ట్ర, జిల్లా ప్రజలకు 'వినాయక చవితి' శుభాకాంక్షలు



**అనంతపురం, ఆగస్టు 26 నవభూమి బ్యూరో:** రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిపయ్యావుల కేశవ్ రాష్ట్ర, జిల్లా ప్రజలకు "వినాయక చవితి" శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంవత్సరం వినాయక చవితి పండుగ ఆగస్టు 27న వచ్చిందని, ఈ రోజున వినాయకుడిని ఘనంగా పూజించడం, ఊరేగించడం, నిమజ్జనం చేయడం చేస్తుంటారన్నారు. గణేష్ నవరాత్రులు అంటే 9 రోజులు వినాయకుడిని పూజించి 10వ రోజు నిమజ్జనం చేస్తారన్నారు.వినాయకుడిని భక్తితో పూజిస్తే తలపెట్టిన ఏ కార్యంలో అయినా ఆటంకాలు, ఇబ్బందులు లేకుండా విజయం సాధిస్తారని నమ్మకం అని, అందుకే వినాయక చవితి పండుగ రోజు విఘ్నహర్త అయిన వినాయకుడి పూజ ఘనంగా చేస్తారన్నారు. ప్రతి ఏడాది భాద్రపద మాసంలో వినాయక చవితి పండుగను నిర్వహించుకుంటున్నామన్నారు.గణనాథుని ఆరాధన సమాజంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం, సద్భావనలను పెంపొందిస్తుందని, గణపతి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యంతో నిండాలని కోరుకున్నారు.ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజిద్దామని, పర్యావరణాన్ని కాపాడే యజ్ఞంలో భాగమవుదామన్నారు. రంగురంగుల విగ్రహాలతో పర్యావరణానికి జరిగే నష్టాన్ని తగ్గిద్దామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తస్థాయిలో అందాలని, జిల్లా ప్రజలకు పరిపూర్ణమైన ఆయురారోగ్యాలు సిద్దించాలని కోరుకుంటూ.. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు.ఆ గణపతి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లాను ముందంజలో నిలపాలని ఈ సందర్భంగా అభిలషించారు. తగు జాగ్రత్తలు పాటిస్తూ.. ఆనందోత్సాహాలతో గణపతి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు.

## జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్.వి



**అనంతపురము, ఆగస్టు 26 నవభూమి:** వినాయక చవితి సందర్భంగా జిల్లాలోని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పర్యావరణ హితంగా ఉత్సవాలు జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్.వి ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.వినాయక చవితి ఎంతో పవిత్రమైన పండుగ అని, అన్ని విఘ్నాలను, సంకటాలను హరించి విజయాన్ని అందించే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరి ఇంటా విఘ్నాలు తొలగి వారు ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సౌభాగ్యాలతో సిరి సంపదలతో తుల తూగాలని సుహృద్భావ వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను ఉపయోగించాలని, పర్యావరణానికి హాని చేసే కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలను వాడరాదని, ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేలా మట్టి వినాయకులని ఉపయోగించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.